బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ

నీలగిరి, అక్టోబర్ 7: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీసుల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు వాటిని బదిలీ చేశారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి హిందూ ఫౌండేషన్ చేయుత

నాగమణికి ఆర్థికసాయం అందిస్తున్న హిందూ ఫౌండేషన్ సభ్యులు

రామగిరి, అక్టోబర్ 7: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన నిరుపేద మహిళ నాంపల్లి నాగమణికి హిందూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించారు. సోమవారం ఆమె ఇంటికి వెళ్లి రూ.21,024 అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సిరిప్రోలు రమేశ్‌నేత, నగర అధ్యక్షురాలు స్రవంతిరెడ్డి, నారీదళ్ సభ్యులు సిరిప్రోలు ఉమాభారతి, తవిటి మురళి పాల్గొన్నారు.

గాజాపై ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే ఆపాలి

- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన

నల్లగొండలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

రామగిరి, అక్టోబర్ 7: పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను తక్షణమే నిలిపివేయాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. గాజాపై ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని సుభాశ్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దాడులను నిలిపివేసేలా భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పై ఒత్తిడి తేవాలని కోరారు. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా ప్రజలు బలవుతున్నారని, ఉద్దేశపూర్వకంగానే పాఠశాలలు, ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల్లో ఇప్పటి వరకు సుమారు 41 వేల మంది పాలస్తీనియన్లు మరణించారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, బండా శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, విశ్వనాథుల లెనిన్, నలపరాజు సైదులు, పి.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట డీజే సౌండ్ యజమనుల ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న డీజే సౌండ్ యజమానులు

రామగిరి, అక్టోబర్ 7: శబ్ద కాలుష్యానికి కారణమవుతుందనే కారణంతో ప్రభుత్వం డీజేలపై నిషేధం విధించడాన్ని నిరసిస్తూ డీజే సౌండ్ యజమానులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు వివిధ శుభకార్యాలల్లో డీజేని నిషేధించడం వల్ల తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి డీజేలు కొనుగోలు చేసిన వారు వీధిన పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు గడియారం సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సీహెచ్.విజయ్‌కుమార్, కార్యదర్శి సైదులు, నందు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి : ఎంపీడీఓ

ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి

తిప్పర్తి, అక్టోబర్7 : గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చేందుకు కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న వినతులను స్వీకరించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పి.శ్రీనివాసులు, వైద్యాధికారి ప్రదీప్‌బాబు, ఏపీఎం శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సాయం

తిప్పర్తి, అక్టోబర్ 7: మండలంలోని వెంకటాద్రిపాలెం మాజీ ఉప సర్పంచ్ బొంత కొండయ్య సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ గ్రామానికి వెళ్లి కొండయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు బొంత యాదయ్య, పల్లె శేఖర్, ఓర్సు చంద్రయ్య, బొంత వెంకన్న, సైదులు, ముత్తయ్య, నాగరాజు, సురేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డెత్ సర్టిఫికెట్ పోయినది

మోదుగు వెంకమ్మ, తండ్రి మారయ్య, గ్రామం, మం॥ చండూరు, జిల్లా నల్లగొండ మరణ ధృవీకరణ పత్రం No.49/D/2019 చండూర్‌లో మోటారు వాహనంపై MRO ఆఫీసుకు వెళుతుండగా మార్గమధ్యలో పోయింది. దొరికినవారు సంప్ర॥9100665674.

NLG-

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.

NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

ప్రజావాణి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్
- గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతుల స్వీకరణ

ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వారితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణఅమిత్

మిర్యాలగూడ, అక్టోబర్ 7: ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో 9 ఫిర్యాదులు వచ్చాయని అందులో సబ్ కలెక్టర్‌కు, వేములపల్లి ఎంపీడీఓకు ఒక్కొక్కటి చొప్పున, జిల్లా మత్స్యశాఖకు రెండు, మిర్యాలగూడ తాసీల్దార్‌కు 4, తిరుమలగిరి(సాగర్) తాసీల్దార్ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించామని, వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చామని సబ్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

మిర్యాలగూడ : సాగర్ ఎడమకాల్వలో పడి మృతిచెందిన వేములపల్లి మండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ అనూష కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ నారాయణఅమిత్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ అనూష కామేపల్లిలో ఇన్‌చార్జి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తూ ఈ నెల 5న విధులు ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సాగర్ కాల్వలో పడి గల్లంతై మృతి చెందినట్లు తెలిపారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నట్లు పేర్కొన్నారు. అనూష కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల పరిహారం అందించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎండీ.సయ్యద్, మల్లు గౌతంరెడ్డి, సుచిత, రాణి, భవాని, సబిత, వనజ, వజ్రమ్మ, సైదమ్మ, పార్వతి, రాధాబాయ్, అరుణ, ధనలక్ష్మి, మాధవి, అలివేలు, లక్ష్మి, లలిత పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన నీటిపారుదలశాఖ ఎస్ఈ

నిడమనూరు చెరువును పరిశీలిస్తున్న ఎస్ఈ శ్రీధర్‌రావు

నిడమనూరు, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని నల్లచౌట చెరువును సోమవారం నీటి పారుదల శాఖ ఎస్ఈ శ్రీధర్‌రావు పరిశీలించారు. మినీ ట్యాంక్‌బండ్, పాత వంతెన స్థానంలో కొత్త వంతెన, అలుగు ముందు భాగంలో కాజ్‌వే, వరదల శాశ్వత నివారణకు నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఇటీవల ఎస్ఈకి లేఖ రాశారు. దాంతో ఆయన చెరువు, పాత వంతెన, చెరువు అలుగును ఈఈ కరుణాకర్, డీఈ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. మినీ ట్యాంక్ బండ్ పనులు సంవత్సరాల తరబడి సాగుతున్న తీరు, చెరువు శిఖం ఆక్రమణ, వర్షాల వల్ల వచ్చే వరదల నివారణలకు చర్యలు చేపట్టాలని నాయకులు కుందూరు లక్ష్మారెడ్డి, విశ్వనాథుల రమేశ్ ఎస్ఈని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ డిసెంబర్‌లోగా సైడ్ లైటింగ్, సీసీ లైనింగ్, పార్కు, క్రీడా పరికరాల ఏర్పాటు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనుల మంజూరుకు అంచనా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. చెరువు కట్టపైకి వెళ్లేందుకు పూర్వం నుంచి ఉన్న దారిని పునరుద్ధరించాలని స్థానికులు ఆయనకు విన్నవించారు. ఆయన వెంట ఏఈలు జగపతి, ప్రవీణ్‌రాజు, నాయకులు మెరుగు మధు, గాయకవాడ లక్ష్మీనారాయణ, ఉన్నం శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నల్లగొండ సిటీ, అక్టోబర్ 7, కనగల్ మండలం ఎం.గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ నాగుల వంచ శేఖర్‌రావు తల్లి ఇటీవల మృతి చెందారు. సోమవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఐతగోని యాదయ్య గౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోతి శ్రీనివాస్, నాయకులు గోన రవీందర్‌రావు, మాజీ వైఎస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, ఎర్రవెల్లి నర్సిరెడ్డి ఉన్నారు.

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్ బీసీ సంఘం నాయకుల వినతి

మిర్యాలగూడ, అక్టోబర్ 7: మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని, ఈ సారి జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఆయన వెంట బంటు వెంకటేశ్వర్లు, నాయకులు ఉన్నారు.

బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా మధు

మధుకు నియామకపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య

చిట్యాల, అక్టోబర్ 7 : బీసీ యువజన సంఘం జిల్లా జనరల్ సెక్రటరీగా గుండ్రాంపల్లికి చెందిన రావుల మధుసూదన్‌ను నియమించారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆర్. కృష్ణయ్య సోమవారం మధుసూదన్‌కు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ పట్టాలు రద్దు చేయాలని తాసీల్దార్‌కు వినతి

వినతిపత్రం చూపుతున్న గ్రామస్తులు

గుర్రంపోడు, సెప్టెంబర్ 7: మండలంలోని కొనాయిగూడెం లో గ్రామ అవసరాల నిమిత్తం వినియోగించే ప్రభుత్వ భూమిని ఇటీవల బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి అక్రమంగా పట్టా చేయించుకున్నారని, దానిని రద్దు చేయాలని కోరుతూ కొనాయిగూడెం గ్రామస్తులు సోమవారం ప్రజాపాలనలో తాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ భూమిని పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డుపై దిగబడిన లారీ

- వాహనాల రాకపోకలకు అంతరాయం

తాత్కాలిక రోడ్డుపై మట్టిలో దిగబడిన లారీ

త్రిపురారం, అక్టోబర్ 7: మండలంలోని బాబుసాయిపేట వద్ద వంతెన నిర్మాణం కొనసాగుతుండగా పక్క నుంచి తాత్కాలిక మట్టిరోడ్డు ఏర్పాటు చేశారు. సోమవారం కుక్కడం నుంచి త్రిపురారం వస్తున్న ధాన్యం బస్తాల లారీ రోడ్డుపై మట్టిలో కూరుకు పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నిరంతరం డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌కు వెళ్లే ఉద్యోగులు, జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలు రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని, తాత్కాలిక రోడ్డును పటిష్టంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి రిమాండ్

చండూరు,అక్టోబర్ 7: చండూరు మండలంలోని గ్రామానికి చెందిన బాలికపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు రూరల్ దేవారంపాడుకు చెందిన వాటుపల్లి బాబీ(24) అదే గ్రామంలో మేస్త్రి పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. ఆదివారం సాయంత్రం మద్యం మత్తులో ఒంటరిగా ఉన్న బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

దుకాణాల నిర్వహణకు 14న బహిరంగ వేలం

రామగిరి, అక్టోబర్ 7: నల్లగొండలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయం వద్ద రెండు సంవత్సరాల పాటు కొబ్బరికాయలు, పూజా సామగ్రి విగ్రయించుకునేందుకు ఈ నెల 14న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కుశలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచుకున్న వారు రూ.10వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. వివరాలకు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

రేపు ఖోఖో బాలికల జట్ల ఎంపిక పోటీలు

నల్లగొండ రూరల్, అక్టోబర్ 7: ఖేలో ఇండియా సౌత్ జోన్ నేషనల్ సబ్ జూనియర్స్, జూనియర్స్ ఖోఖో (బాలికల)క్రీడాకారుల ఎంపిక పోటీలు ఈ నెల 9న నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు ఖోఖో అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, ఆర్గనైజర్ ఐతగోని విజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు తమిళనాడులోని కొయంబత్తూర్‌లో జరిగే ఖేలో ఇండియా సౌత్ జోన్ నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి ఉమ్మడి జిల్లా నుంచి సబ్‌జూనియర్స్, జూనియర్స్‌లో ఐదుగురు చొప్పున క్రీడాకారులను ఎంపిక చేసి పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఉదయం 9 గంటల నుంచి ఎన్జీ కళశాలలో ఒరిజినల్ ఆధార్‌కార్డు, బోన ఫైడ్, పుట్టిన తేదీ ధ్రవపత్రం, నాలుగు పాస్ ఫొటోలతో రిపోర్ట్ చేయాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్ 9949337099ను సంప్రదించాలని కోరారు.

అనారోగ్యం తాళలేక మహిళ ఆత్మహత్య

అడవిదేవులపల్లి, అక్టోబర్ 7: ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని మొల్కచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీతండాలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీతండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ రమావత్ తులసీరాం భార్య వాలి(27) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. తన వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడొద్దని భావించిన వాలి సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం నిద్ర లేచిన కుటుంబ సభ్యులు వాలి ఉరికి వేలాడుతుండడాన్ని గమనించి ఆమెను కిందికి దించారు. అప్పటికే ఆమె మృతిచెందింది. వాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి తండ్రి వప్రాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కొండమల్లేపల్లి, అక్టోబర్ 7 : అక్రమంగా ఇసుక తరలించిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. దేవరకొండ మండంలోని ముదిగొండ వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మండల కేంద్రంలో పట్టుకొని వాటి డ్రైవర్లు నక్క అంజయ్య, దూదిమేట్ల శ్రీను, కనకటి భద్రయ్యపై కేసు నమోదు చేసినట్లు, ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

సహ చట్టం కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్

నల్లగొండ, అక్టోబర్ 7: సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 10న నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 10న సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, నాయకులు సైదులు, మేకల శ్రీహరి, కాడబోయిన సాయి, మల్లయ్య, శంకర్, రాంబాబు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నేటి యువతరానికి స్ఫూర్తి బెల్లి యాదయ్య

- ఓయూ ప్రొఫెసర్ కాశీం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాశీం

రామగిరి, అక్టోబర్ 7: తన రచనలతో సమాజ చైతన్యానికి కృషి చేస్తున్న డాక్టర్ బెల్లి యాదయ్య నేటి యువతరానికి స్ఫూర్తి అని, ఆయన సేవలు అభినందనీయమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రముఖ కవి, రచయిత కాశీం కొనియాడారు. నల్లగొండకు చెందిన మట్టికవి డాక్టర్ బెల్లి యాదయ్య సాహిత్య పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు జాతీయ స్థాయిలో బెల్లి యాదయ్య ఎన్నో పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. ఓవైపు తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తూనే మరోవైపు విద్యార్థులను సాహిత్యం వైపు చైతన్యపరిచి ఎంతో మందిని తీర్చిదిద్దారని కీర్తించారు. ప్రపంచ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడి ఎంవీ గోనారెడ్డి మాట్లాడుతూ యాదయ్య కవితా శైలిని వివరించారు. వాగ్గేకారుడు చింతల యాదగిరి, రచయిత్రి భానుశ్రీ కొత్వాల్ మాట్లాడారు. అనంతరం డాక్టర్ బెల్లి యాదయ్యను ఆత్మీయ మిత్ర బృందం ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందించింది. సీనియర్ జర్నలిస్టు ఎన్. క్రాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ బకరం నరసింహ, జి. మహేందర్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల పరమేశ్ యాదవ్, ఆత్మీయ మిత్రులు మర్రి మహేందర్‌రెడ్డి, గాయకుడు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, ఫిలిం డైరెక్టర్ బాబ్లీ పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలకు త్వరలో పక్కా భవనాలు

- ఎమ్మెల్యే బీఎల్ఆర్


లక్ష్మీపురం గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 7 : మిర్యాలగూడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా ప్రతి నిధులు, అధికారులు పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ ఆవుల రజితాదేవేందర్‌రెడ్డి, బక్కారెడ్డి, వెంకట్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

దామరచర్ల: మండలంలోని తిమ్మాపురంలో పిల్లవాగు బంగారుమైసమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం నిర్వహించిన భూమిపూజలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఉన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి

- జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

వేములపల్లి : మాట్లాడుతున్న జడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

వేములపల్లి/మాడ్గులపల్లి, అక్టోబర్ 7: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా నిర్వహించాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అందించే వినతిపత్రాలను, ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేయబడిన గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పక